# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 244 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 10 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి




## తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు

**సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి.. అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన**

**రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి.. ఇక నుంచి డిసెంబర్ 9నే తెలంగాణ ఆవిర్భావం**

**తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది.. తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు**

**తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు.. మరెందరో ఆత్మబలిదానాలు**

**అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే

..మిగతా 2లో




## అదానీ, రేవంత్ భాయ్ భాయ్

**అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!**

**బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు**

**పోలీసులను నిలదీసిన కేటీఆర్.. పోలీస్‌స్టేషన్‌కు తరలింపు**



హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం

..మిగతా 2లో

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

**ఎక్కడ్కైనా తల్లికి కిరీటం ఉంటుందా**

**తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ**



హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాన తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేంవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది

..మిగతా 2లో

## దొంగలతో రేవంత్ దోస్తీ

**అసెంబ్లీకి వెళ్తే అడుకోవల్సిన అవసరం ఏమిటి**

**రాహుల్ గాంధీ అదానిని వ్యతిరేకిస్తే రేవంత్ సపోర్టు చేస్తాడా..?**

**ప్రాణాలకు తెగించి రాష్ట్రం సాధించిన మహోన్నతుడు కేసీఆర్**

**అసెంబ్లీలో రేవంత్ అక్రమాలను ఎండగడతాం : మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): దొంగలతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నాడని, అదానీ, రేవంత్ రెడ్డి ఒక్కట్కై తెలంగాణ ప్రజాలతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. అదానీ, రేవంత్ దోస్తానాను శాసనసభ వేదికగా ఎండగడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. "రాష్ట్ర సాధనలో భాగంగా పదవీ త్యాగంతో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైందన్నారు. ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన తెలంగాణ మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దీక్షకు దిగి దేశ రాజకీయ వ్యవస్థను మెడలు వంచిన రోజు, తెలంగాణ

..మిగతా 2లో





## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

**15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు**

హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం

..మిగతా 2లో

## మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

**రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ**



హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు.

# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి



మొదటి పేజీ తరువాయి...
అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ,





సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

మొదటి పేజీ తరువాయి...
తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏవిరీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శు భాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన ఆస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్‌లో రబ్బర్ బులెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉ ంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిరదని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నె÷%-%లకెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. ?రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇకపోతే తెలంగాణ రావడానికి కారణం సోనియాగాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ చిహ్నంలో మార్పు జరగలేదన్నారు. తెలంగాణ గీతాన్ని రూపొందించి అధికారికంగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఉ న్న విగ్రహాలు పార్టీకి సంబంధించినవని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రభుత్వపరంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నామని..
రాష్ట్ర ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఇటీవల వరదలు వస్తే కేంద్రం కేవలం రూ.400 కోట్లు ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం నుంచి నిధుల సాధనకు అందరం కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సొంత అజెండాతో తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. తమ ప్రభుత్వం రూపొందించిన విగ్రహంలో రాష్ట్ర ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, శ్రమైక జీవనరూపం, ఆశీర్వాదం కలగలిసిన నిండైన రూపముందని చెప్పారు. శాసనసభలో సీతక్క మాట్లాడారు.'తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నామంటూ భారాస, భాజపా నేతలు మాపై విమర్శలు చేస్తున్నారు. గత పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడైనా అధికారికంగా ఆవిష్కరించారా? కేటీఆర్ సోదరికి దేవతా విగ్రహ రూపాన్ని ఇస్తే ఎలా ఉ ంటుందో అలా పెట్టుకొని దాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దారు. నేడు మేం తెలంగాణ బిడ్డల అస్తిత్వానికి అనుగుణంగా ఉ ండేలా విగ్రహాన్ని రూపొందించాం. గుండెల నిండా పాడుకునే 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర గీతంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన గత పాలకులకు రాలేదు. నేడు మేం చేస్తుంటే అడ్డుకుంటున్నారు. ఉద్యమ సమయంలో టీజీ అని.. అధికారంలోకి వచ్చాక టీఎస్ అని మార్చారు. అప్పుడు భాజపా మాట్లాడలేదు. పార్టీ పేరులో తెలంగాణ పదాన్ని తొలగించారు. ఇప్పుడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పెట్టిన విగ్రహాన్ని చూస్తుంటే మా అక్కాచెల్లెళ్లను చూసినట్లే ఉంది. తెలంగాణ మహిళలు మట్టి బిడ్డలు.. ఆ శ్రామిక తత్వానికి ప్రతిరూపంగా రూపొందించాం' అని సీతక్క అన్నారు.



# పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన

## అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం):** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. ముఖ్యంగా శివసేన (యూబీటీ), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు శనివారం మమత చేసిన ప్రకటనపై స్పందించాయి. పరోక్షంగా ఆమెకు మద్దతు తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజయం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం(అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీలకు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

# అదానీ, రేవంత్ భాయ్ భాయ్

మొదటి పేజీ తరువాయి...
చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆదానీ దొంగ అని, అవినీతి చేసిందని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిరదని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

## తెలంగాణ గ్రూప్-2

# హాల్ టికెట్ల విడుదల

మొదటి పేజీ తరువాయి...
మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.
.

# దొంగలతో రేవంత్ దోస్తీ

మొదటి పేజీ తరువాయి...
ప్రజా కదలికలతో ఢిల్లీ పాలకుల గుండెల్లో గుబులు పుట్టినరోజు డిసెంబర్ 9. దీక్ష ఫలవంతమైన డిసెంబర్ 9న దీక్షా విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులు అర్పించామని, కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన తెలిపారు. దేశ వ్యాప్తంగా అదానీ మంచివాడు కాదని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో మాత్రం అదానీతో రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ అదానీపై ఇతర రాష్ట్రాల్లో దుర్మార్గపు ప్రచారం చేస్తుంటే ఇక్కడమాత్రం మంచివాడని అన్నట్లుగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ, రేవంత్ ఒక్కటై తెలంగాణ ప్రజానికంతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడతామనన్నారు. గురుకుల, లగచర్లలో గిరిజనుల నుంచి బలవంతంగా భూములు లాక్కొంటున్న విధానాన్ని, రైతన్నల సమస్యలు, నెరవేరని గ్యారంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన విధానాన్ని, రాష్ట్రంలో నెలకొన్న ప్రతి సమస్యను అసెంబ్లీలో చర్చకు పట్టుబడతామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడిని, ముఖ్యంగా తెలంగాణ తల్లిని మారుస్తానంటున్న రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనను నిరసిస్తూ తెలంగాణ ప్రజల ఆర్తిని రెండు సభల్లో వినిపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



పీడీపీ చౌరస్తా వద్ద సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి



అరాంఘర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న ఎన్ ధనుంజయ, జెల్ పల్లి నరేందర్ తదితరులు

బుద్వేల్, డిసెంబరు 9(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ అదినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ లో సోమవారం వాడవాడల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆరాంఘర్ చౌరస్తాలో మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్. దనుంజయ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు జెల్ పల్లి నరేందర్, రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన మహ్మద్ ఖాలేద్, ఎం. భాస్కరౌడ్, సరికొండ వెంకటేశ్, పడమటి శ్రీధర్ రెడ్డి, రమాదేవి, సబితా రెడ్డి, శాంతమ్మ, శరవణ్ రాజ్, నర్సింహ్మ, యాదవ్, మసున వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ లో...**

రాజేంద్రనగర్ లో డివిజన్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యకుడు మహ్మద్ గౌస్ అలీ ఆధ్వర్యంలో జరిగిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేశ్, రాజేంద్రనగర్ డివిజన్ అద్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, ఎం.యాదమ్మ యాదవ్, మంగళారం శ్రీనివాస్, దుంబాల ఝాన్సీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పీడీపీ చౌరస్తాలో**

పీడీపీ చౌరస్తాలో జరిగిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మీ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం సోనియా గాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు దుంబాల ఝాన్సీరెడ్డి, అత్తాపూర్ కు చెందిన రమాదేవి తదితరులు పాల్గోన్నారు.



రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా లో కేక్ కట్ చేస్తున్న పలుగుచెరువు మహేష్, బొక్క ప్రభాకర్ రెడ్డి, మహ్మద్ గౌస్ అలీ తదితరులు



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నా రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తో కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానిస్తున్న వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

## వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

బుద్వేల్, డిసెంబరు9 (ప్రభాత ఉదయం) ఈ నెల 20, 21వ తేదీలలో నిర్వహించే వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరుకావల్సిందిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. సోమవారం వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, రైతు, వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డితో కలసి శాసనసభ ఆవరణలో మఖ్యమంత్రిని కలసి ఆహ్వానాన్ని అందజేశారు. దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా 'స్పందించినట్లు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, కోదండరెడ్డిలను సైతం వజ్రోత్సవాలకు ఆహ్వానించగా వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీన మూడు నుంచి నాలుగు వేల మంది రైతులతో రైతు సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఆ సమావేశాలకు ముఖ్యమంత్రి హాజరౌతారన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న పోరెడ్డీ ధర్మా రెడ్డి

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దివస్

బుద్వేల్, డిసెంబరు9 (ప్రభాత ఉదయం): ధీక్షా దివస్ ను పురస్కరించుకుని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బుద్వేల్ లోని సెయింట్ ఆల్ఫోన్సా కరుణాలయంలో మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాతుతు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అమరణ నిరాహార దీక్ష తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిందని గుర్తు చేశారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన డిసెంబరు 9ని దీక్షా దివస్ గా పిలుచుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.ప్రీతమ్ రాజు, కవేలిగూడెం గిరిబాబు, దేవదాస్, నరేశ్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి , కట్టెలమండి గౌతమ్. సుల్తానా. యశోదమ్మ. శ్రీను, వెంకటేశ్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవతి మరణానికి కారణమైన సినీ నటుడు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయాలి



హేమ జిల్లోజు

బుద్వేల్, డిసెంబరు9 (ప్రభాత ఉదయం): పుష్ప 2 బెనిఫిట్ షో సందర్భంగా రేవతి అనే మహిళ చనిపోయిందని దీనికి కారణమైన సినీ నటుడు అల్లు అర్జున్ తో పాటు బెనిఫిట్ షో కు అనుమతి ఇచ్చిన మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ జిల్లోజు సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సంధ్య థియేటర్ యజమానిని, మేనేజర్ , సెక్యూరిటీ ఆఫీసర్ ను అరెస్ట్ చేసిన పోలీసులు అల్లు అర్జున్ ను , పర్మిషన్ ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేయాలన్నారు. లేనట్లయితే ఆమ్ ఆద్మి పార్టీ ఆద్వర్యంలో అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష



శ్రీకాంత్

బుద్వేల్, డిసెంబరు9 (ప్రభాత ఉదయం) భర్త ను వదిలి తనతో సహజీవనం చేస్తున్న ఓ వివాహిత మహిళ ను హత్య చేసిన సంఘటనలో ఓ వ్యక్తికి జీవిత ఖైదు విదించడంతో పాటు రూ. 3వేల జరిమాన వేశారు. వివరాలను అత్తాపూర్ ఇన్స్పెక్టర్ టి.వెంకట్రామిరెడ్డి సోమవారం వెల్లడించారు. బీదర్ తాలుకా ప్రాంతానికి చెందిన జ్యోతి (35) భర్తను వదిలేసి ఒంటరిగా ఉంటుండగా, అదే ప్రాంతానికి చెందిన శ్రీకాం త్ కండుగ్లే (30) తో పరిచయం ఏర్పడింది. దీంతో వివాహితుడైన శ్రీకాంత్ జ్యోతి తో రాంబాగ్ ప్రాంతం లో సహజీవనం చేస్తుండేవాడు. 2019 నవంబరు 7వ తేదీన శ్రీకాంత్ తనతో సహజీవనం చేస్తున్న జ్యోతి ని హత్య చేసాడు. ఈ కేసులో శ్రీకాంత్ కు యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు రూ. 3వేల జరిమాన విదిస్తు రంగారెడ్డి జిల్లా నాలుగవ అదనపు జిల్లా జడ్జి కవిత నేరస్తుడు శ్రీకాంత్ కు యావజ్జీవ కారాగార శిక్ష ను విదిస్తు సోమవారం తీర్పు వెలువడించింది. ఈ కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అత్తాపూర్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, డిసెంబర్ 8(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా తీర్చిదిద్దుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీది

**రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి**

**ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు రక్తదానం చేసిన కొండకళ్ల నాగేందర్‌రెడ్డి**

రాజేంద్రనగర్, డిసెంబర్ 6(ప్రభాత ఉదయం) ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యార్థుల బతుకులు మారుతాయని గ్రహించి కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చిందని రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకోని సోమవారం గాంధీభవన్ లో జరిగిన రక్తదాన శిభిరంలో ఆయన పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌కుమార్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్, ఎమ్మెల్సీ వెంకట్‌బల్మూర్, రోహిన్‌రెడ్డిలతో కలిసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొండకళ్ల నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ, సోనియాగాంధీల నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా తీర్చిదిద్దుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ఇప్పటికే అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. అందుకు ప్రజలకు తమ పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బీసీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు

రాజేంద్రనగర్, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) జే ఎన్ ఏ ఎఫ్ ఏ యు వైస్ ఛాన్సలర్ గా నియమించినందుకు ఎనముల రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ ఉద్యోగ సంఘాలు బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు .గంగాధర్ కి ఇన్చార్జి వైస్ ఛాన్సర్ కాకుండా పూర్తి బాధ్యతలు ఇవ్వవలసిందిగా ఎనముల రేవంత్ రెడ్డి కి బీసీ ఉద్యోగుల సంఘం తరపున బీసీ సంఘాల తరపున విజ్ఞప్తి చేశారు. ఇంచార్జ్ వైస్ ఛాన్స్ లర్ ని సన్మానించే కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ గౌడ్, మహిళా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమాదేవి, అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.భిక్షపతి , కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఐక్య కార్యాచరణ సమితి ఛైర్మన్ దీటి మల్లయ్య, కన్వీనర్ కైరంకొండ యాదగిరి, రాష్ట్ర నాయకులు కాపర్తి మోహన్ కృష్ణ, పాక దేవేందర్, పాక మధుసూదన్, తదితరులున్నారు.



## కామన్ ప్లాట్ ఫామ్ క్రాంతి వర్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ రాజేంద్రనగర్ ఇంటర్నేషనల్ ఆంటీ - కరప్షన్ డే 9th

రాజేంద్రనగర్, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) "ఇంటర్నేషనల్ ఆంటీ - కరప్షన్ డే 9th సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉపన్యాసాలు, పాటలు, డైలాగు విద్యార్థిని విద్యార్థులు చెప్పారు వారికి బహుమతులు అందించడం జరిగింది ముఖ్య అతిథిగా శ్రీ వెంకట స్వామి(L I C అభివృది) అధికారి, శ్రీ శ్రీధర్ బీజేపీ సీనియర్ నాయకులు, శ్రీ సొల్కర్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు, శ్రీకాంత్, భాస్కర్, మేడం సుధ రాణి కాలేజ్ ప్రిన్సిపల్, వైఎస్ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ లెక్చరర్స్ మురలీ, పాల్గోన్నారు. ముఖ్యతిది వెంకటస్వామి మాట్లాడుతూ ... అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతాయి. దారిద్ర్యం, వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయి. అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి, రాజ్య వైఫల్యానికి దారి తీస్తుంది. ప్రభుత్వాలు, ప్రయివేటు సంస్థలు, ఎన్జీవోలు, మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలుపంచుకోవాల్సి ఉంది. శ్రీ. శ్రీదర్ గారు మాట్లాడుతూ అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యంలో క్షీణత లాంటివి



విద్యార్థులకు వస్తువులు పంపిణీ చేస్తున్న కామన్ ప్లాట్ఫార్ సమస్త ప్రతినిధులు

చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయి.

**కొత్త సోల్కార్ రెడ్డి మాట్లాడుతూ...**

**అవినీతిని అరికట్టగలిగే మార్గాలు**

కోర్టుల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయడం, హక్కుల కమిషన్లను ఆశ్రయించడం, ఇంటర్నెట్, టీవీ, ప్రింట్ మీడియాను ఆశ్రయించడం, సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరడం వంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకైనా తగ్గించవచ్చు. యాంటీ కరెప్షన్ సంస్థలు ఏర్పాటు చేయడం, అనుమానాస్పద లావా దేవీలను గుర్తించడం, వివిధ దేశాలు పరస్పరం సహకరించుకోవడం, అన్ని రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకు తగ్గించవచ్చు. శ్రీ క్రాంతివర్మ మాట్లాడుతూ ఎన్నికల రాజకీయ వ్యవస్థలో అవినీతి తొలగించేందుకు సంస్కరణలు చేపట్టాలి. ప్రతీ కార్యాలయంలో సేవల వివరాలు అవి పొందే విధి విధానాలు ఏ పని ఎన్నిరోజుల్లో చేస్తారో వివరించే ఫిజికల్ చార్టర్‌లు చాలా శాఖల్లో ప్రకటించారు. వీటిని సక్రమంగా అమలుజరిగేలా కార్యాచరణ ఉండాలి. శ్యాంసుందర్ వైఎస్ ప్రిన్సిపల్. పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం ప్రజలకు తెలుసుకునే వీలు కలిగింది. దీన్ని సక్రమంగా వినియోగించుకుంటే అవినీతి దూరమవుతుంది. కేంద్రీకృత పాలన అవినీతికి మూలమైంది. దీనికి విరుగుడుగా అధికార వికేంద్రీకరణ జరగాల్సి ఉంది. జవాబుదారీతనంతో స్థానిక ప్రభుత్వాలు సాధించాలి. ప్రిన్సిపల్ సుధర రాణి మాట్లాడుతూ మనదేశాన్ని మనమే రక్షించుకునే దిశగా ప్రతీఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా ప్రతిన బూనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ౬౦ ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియా గాంధీ

## టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం...





కూకట్‌పల్లి, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో, బాలాజీ నగర్ జనతా నగర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో, ఓల్డ్ బోయిన్ పల్లి హస్మత్ పేట్ లోని అంబెద్కర్ విగ్రహం వద్ద కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు, ప్రజాపాలన విజత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత గుప్తా, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు బండి రమేష్, సత్యం శ్రీరంగం పాఠ్యపుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేస్తూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించి, నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, కెసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని సోనియా గాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ అని అన్నారు. పార్టీకి నష్టం జరిగినా.. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి, తెలంగాణ దేవత సోనియా గాంధీ అని, త్యాగానికి మారు పేరు ప్రేమ కోసం అన్ని వదిలి పెట్టుకున్న మహిళ, ఆమె యొక్క త్యాగం, ఆమె యొక్క సేవలు మరిచిపోలేమని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున్ యాదవ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మహిళా డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న చిట్టెం పురుషోత్తం రెడ్డి

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం)యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువ నాయకులు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి, మిఠాయిలు పంచారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, కౌన్సిలర్లు మురళి, దౌలు, నాగిరెడ్డి, శ్రీనివాసులు, నరహరి గౌడ్, కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కురువ సురేష్, మల్దకల్ మండలం అధ్యక్షులు తిమ్మప్ప, గట్టు మండలం అధ్యక్షుడు మహబూబ్, కేటి దొడ్డి మండలం అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ధరూర్ మండల ఉపాధ్యక్షుడు టీ. పరుశురాముడు, గద్వాల మండలం ఉపాధ్యక్షుడు యుగేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాళ్లగూడ పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి

శంషాబాద్, డిసెంబర్ 9( ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం మాజీ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి రాల్లగూడలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయాన్ని సందర్శించారు. పురాతనమైన ఆలయాన ఆధునిక హక్కులతో పునర్నిర్మించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు . ఆలయ నిర్మాణానికి కృషి చేసిన స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్. పూర్తి సహాయ సహకారాలు అందించిన గ్రామస్తులకు ఆయన అభినందనలు తెలిపారు. దైవ సంబంధమైన కార్యక్రమాల వల్ల మనశ్శాంతి పెరుగుతుందని సూచించారు.



కొత్తకోట పట్టణ కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత ఏఐసీసీ అధినేత సోనియా గాంధీకి దక్కింది

## కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి

కొత్తకోట, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీకి దక్కిందని కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ తల్లి, ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిచ్ పల్లి, కొత్తకోట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మేస్త్రి శ్రీను ఆధ్వర్యంలో ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బీచ్ పల్లి, కొత్తకోట టౌన్ అధ్యక్షులు మేస్త్రి శ్రీనన్న , మండల నాయకులు సలీం , కో ఆప్షన్ సభ్యులు మేషేక్ , మాజీ జడ్ పి టి సి పిజే బాబు ,కొత్తకోట మైనార్టీ టౌన్ అధ్యక్షులు ఏజాజ్ అలి , బీసీ సెల్ అధ్యక్షులు శ్రీను , ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు రవి రెడ్డి , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , వనపర్తి కృష్ణారెడ్డి లతీఫ్ , ప్రసాద్ , పెంటన్న , సాయిలు యాదవ్ , తయ్యబ్ , ముజీబ్ , నరేంద్ర సాగర్ , దేవరకద్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ముస్తఫా , యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి , యూత్ జర్నల్ సెక్రెటరీ అజహర్ అలి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దిలీప్ రెడ్డి ,శ్యామ్ , ఖేసర్ , శ్రీకాంత్ , నజీమ్ , బాలరాజు , ఖలీల్ ఫిరోజ్, డోలు మన్నెం, నాగరాజు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.




# నేటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం)ఇటిక్యాల మరియు ఎరవల్లి మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నుంచి ఉద్యోగులు సమ్మెకు వెళ్తున్నట్లు సమగ్ర శిక్ష ఉద్యోగులు తెలిపారు. సోమవారం ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల విద్యాశాఖ అధికారులు సి. వెంకటేశ్వర్లు, జె.అమీర్ పాష కు వారు సమ్మె పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో, కేజీబీవీ ఎస్ఓ ఆసియా బేగం మరియు సిఆర్టి రత్నమాల, మండల అధ్యక్షులు హనుమంతు ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి , రెండు మండలాల ఎస్ఎస్సి సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య

శంషాబాద్, డిసెంబర్ 9( ప్రభాత ఉదయం ) శంషాబాద్ మండలంలోని ముచ్చింతల గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్థానిక మాజీ సర్పంచ్ బీర్ల పెంటయ్య విరాళాన్ని అందజేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశించినందున తమ గ్రామంలో కెమెరాల ఏర్పాటుకు అవసరమైన నిధులను బీర్ల పెంటయ్య స్థానిక శంషాబాద్ పోలీసులకు అందజేశారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామస్తుల ఆస్తులకు మానప్రాణాలకు రక్షణ పెరుగుతుందని పెంటయ్య భావించారు . ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని ఆయన అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామంలోనికి కొత్త వ్యక్తులు వస్తున్న విషయం గుర్తుతెలియని అదంతాకులు వచ్చే విషయాన్ని పసిగట్టడానికి వీలు ఉంటుందని అన్నారు. సీసీ కెమెరాలు ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.




# ప్రజాపంపిణి వ్యవస్థను బలోపేతం చేయాలి

## కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి: ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. నర్మద

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) గద్వాల అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సోమవారం ప్రజా పంపిణి వ్యవస్థను బలోపేతం చేసి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలనీ కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.నర్మద మాట్లాడుతూ జిల్లాలో గతం లో రేషన్ కార్డుల సర్వే నిర్వహించిన సందర్భంగా చాలా గ్రామాలలో ప్రజలు ఒక్కొక్క కుటుంబంలో రెండు లేదా మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నారని, చాలా కుటుంబాలలో కొత్తగా పిల్లలు కూడా పుట్టి పెరగడం జరిగిందన్నారు. దాదాపు 8 సంవత్సరాల నుండి ఎలాంటి కొత్త రేషన్ కార్డులు విడుదల చేయలేదని,రేషన్ కార్డులో చేర్పులు మార్పులు కూడా చేయలేదని, వేల కుటుంబాలకు రేషన్ కార్డులు లేనందు వాళ్ళ ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. అదేవిధంగా పెరుగుతున్న నిత్యవసర ధరలతో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. చౌక దుకాణాల్లో 14 రకాల నిత్యవసర వస్తువులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఐద్వా మండల కార్యదర్శి రాణి ,లక్ష్మి, నర్సమ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో నిజమైన సంబురాలు ఇప్పుడు జరుగుతున్నాయి: కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి



కూకట్‌పల్లి, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నిజమైన సంబురాలు ఇప్పుడు జరుగుతున్నాయని కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. సోమవారం బాలానగర్ డివిజన్ లోని రాజు కాలని ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆర్థికంగా ఎంతో చేయూతను ఇస్తుందన్నారు. ఉచిత కరెంటు ద్వారా నేడు అనేక మంది పేదలు ఆర్థిక భారం పడకుండా సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రయోజనం వంటింటి మహిళలకు ఒక వరం లాంటిదని అన్నారు. ఇవన్నీ సంక్షేమ పథకాలు ఏనాడు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో లేవని, బిఆర్ఎస్ ప్రభుత్వం అమాయక ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అనంతరం రాజుకాలనీ ప్రధాన రోడ్డులోని పీజేఆర్ విగ్రహం వద్ద కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డితో కలిసి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మధు మోహన్, సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, హేమంత్, జెల్ల శివ,గజానంద్ శేఖర్, రామ్మోహన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఐలాపురం రాజశేఖర్



కూకట్‌పల్లి, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) ప్రగతి నగర్, బాచుపల్లి మండలంలోని ఈనెల 07, 08న జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలు లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. రెండు రోజులు జరిగిన జిల్లా మహాసభలలో 14 అంశాల పైన తీర్మానాలు ఆమోదం చేశారు. అనంతరం నూతన కార్యదర్శివర్గం , జిల్లా కమిటీ ప్రతినిధులు ఎన్నుకోవడం జరిగింది బాలనగర్ మండల నుండి ఐలాపురం రాజశేఖర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి వర్గం ఏడు మంది, జిల్లా కమిటీ సభ్యులు 18 మందితో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికను బాధ్యతగా తీసుకొని, మరింత బాధ్యత పెరిగింది అని భావిస్తూ ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. 14 అంశాలు ఆమోదం పొందిన తీర్మానాలపై పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మరియు ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, కెమికల్ నాళాలను అండర్ డ్రైనేజీ నాళాలుగా ఏర్పాటు చేయాలని, జిల్లా మహాసభలలో తీర్మానాలు చేయడం జరిగింది. ఈ తీర్మానాల పై సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# తెలంగాణ స్వరాష్ట్ర కలను నెరవేర్చిన వనిత సోనియాగాంధీ

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రజల స్వరాష్ట్రకల నెరవేర్చిన వనిత సోనియా గాంధీ అని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కేకేసి వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికుల చీరలను పంపిణి చేశారు. అనంతరంసనియాగాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేసిఅదరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా అవిజె జేమ్స్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వర్, బల్ రెడ్డి, అజయ్, నరేందర్ రెడ్డి, వేణు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, బుచ్చి రెడ్డి, అనిల్ రెడ్డి, రహీమ్ , ఖలీమ్, గఫ్ఫార్ , అనిల్ , అరుణ్ ,మహిళ కాంగ్రెస్ నాయకురాలు లలిత , ఫారీన్ ఖాన్ , శ్యామల , శ్రీలత, శైలజ, శరధ, వెంకటలక్ష్మి, లతా, అశ్విని మరియు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.